ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

17.6.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 19 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదల

ఫస్టియర్ 67.4శాతం

సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత

02

## మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి



02



## 15 ఏళ్ల తర్వాత..

- జన గణనకు నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

02



# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

### 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయండి

అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సిఎం రేవంత్ ఆదేశం

### సరి చేసేందుకు రోజుకు 18 గంటల కష్టం

### రైతునేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

### రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం : భట్టి

**రంగారెడ్డి, జూన్ 16 :** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల

మిగతా 2 లో



## నేటి నుంచే రైతుభరోసా

నేరుగా రైతు ఖాతాల్లో

ఎకరాలతో సంబంధం లేకుండా వర్తింపు

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

02



## రిపోర్టర్లను బెదిరించిన ఝూన్సీరెడ్డి

- మీటింగ్‌లకు వస్తే అరెస్టు చేయిస్తాం
- మా కార్యకర్తలతో కొట్టిస్తాం..
- మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..

02

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా


- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



## విచారణకు వెళితే ఇంత హంగామా?

- ఏసిబి విచారణ ఆధారంగానే చర్యలు
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



02



## బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బీజేపీ కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు

03

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

03



## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

03



## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

రొమ్ముూరు అటవీ సమీపంలో ఉద్రిక్త వాతావరణం



02

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం



మొదటి పేజీ తరువాయి

కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం పదేళ్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్సిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

## మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం



**న్యూఢిల్లీ, జూన్ 16:** సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 16:** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీసీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

## రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

### మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..

**మహబూబాబాద్, జూన్ 16:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. అయితే దీనిపై కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టులు కవర్ చేస్తుండగా, సదరు నాయకులు మాత్రం ఇదంతా ఎందుకు కవర్ చేస్తున్నారనంటూ ఫైర్ అవుతున్నారు. ఈక్రమంలోనే మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు. ఇటీవల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి.

## 15 ఏళ్ల తర్వాత జనగణనకు

### నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

## 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

**హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

### రొయ్యూరు అటవీ సమీపంలో ఉద్రిక్తత వాతావరణం

**ములుగు, జూన్16:** ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## నేటి నుంచే రైతుభరోసా



**హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సివిల్ దుస్తుల్లో అధికారిక విధులు

### దీనిని అంగీకరించలేమన్న సుప్రీం

**న్యూఢిల్లీ, జూన్ 16:** సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్ష్యాలను ధ్వంసం చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు ఇలావున్నాయి. 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## బండిపై ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్, జూన్ 16 :** కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట కలిగింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా భారీ వాహనాలతో కాన్వాయ్ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, తాజాగా హైకోర్టు కొట్టివేసింది.

## విచారణకు వెళితే ఇంత హంగామానా?

### మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం,జూన్16 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఏసీబీ విచారణకు వెళ్లిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విచారణకు అంత హంగామా అవసరమా?. ఏసీబీ విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఉండదు. విచారణ తర్వాత నివేదికల ప్రకారమే చర్యలు ఉంటాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవు. పేదోళ్ల సొమ్ము అక్రమ దారి పట్టింది.. అందుకే విచారణ జరుగుతోంది. కేటీఆర్ ఏదో జరగబోతున్నట్టుగా హల్‌చల్ చేస్తున్నారు. ఏసీబీ విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఉండదు. విచారణ తర్వాత నివేదికల ప్రకారమే చర్యలు ఉంటాయి. కాళేశ్వరం, ఫార్ములా రేసుపై ఏసీబీ విచారణపై నివేదికల ఆధారంగానే చర్యలుంటాయి. దీనిపై బీఆర్ఎస్ నేతలకు అంత హంగామా అవసరమా అనని ప్రశ్నించారు. త్వరలోనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి. బీసీ రిజర్వేషన్‌లకు కట్టబడి ఉన్నాం. పెంచిన రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవరూ బాధపడొద్దు. ఏడాదిన్నర కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 16:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్ధానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

**ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, జూన్ 16 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

- జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు




**ములుగు, జూన్ 16 :** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయండి



- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు

**హైదరాబాద్, జూన్ 16:** బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# స్థానిక ఎన్నికలపై ముందే ఎలా చెబుతారు

**మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ అసహనం**



**హైదరాబాద్, జూన్ 16 :** స్థానిక సంస్థల ఎన్నికలపై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న ఈ ఎన్నికల విషయంలో మంత్రి పొంగులేటి ప్రకటన చేయడాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఈ తరహా అంశాలను కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, వాటిని ముందుగానే మీడియాకు వెల్లడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. ఒక మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశంపై వేరొకరు మాట్లాడడం అనవసరమైన మాట్లాడ్డం ఏంటని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మండిపడ్డారు. అంతేకాదు, ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న వివాదాస్పద అంశాలపై మాట్లాడేటప్పుడు మంత్రులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాంటి సున్నితమైన విషయాలను మీడియా ముందుకు తీసుకురావడం పట్ల పార్టీ అధిష్ఠానం అసహనం వ్యక్తం చేసింది. ఈ తరహా ప్రకటనలు పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉన్నందున పార్టీతో సంప్రదించకుండా ఏ విధమైన ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మంత్రులకు సూచించారు. ప్రతి మంత్రి తమ శాఖ పరిధిలోని అంశాల పట్ల మాత్రమే స్పందించాలని, కోర్టు పరిధిలో ఉన్న విషయాలపై మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టీపీసీసీ చీఫ్ ప్రభుత్వ మంత్రులను కోరారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..

4 హైదరాబాద్ మంగళవారం 17 జూన్ 2025


# రమేష్ నిజంగా మృత్యుంజయుడే!

## సంపాదకీయం



# ఇరాన్ యుద్ధంతో చమురుధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హర్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హర్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హర్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

---

### అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

### రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో

### విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం



**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

---

# యువతిపై చేయి చేసుకున్న ర్యాపిడో రైడర్

**బెంగళూరు, జూన్ 16:** ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు. దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



---

# హర్యానా మోడల్ దారుణ హత్య

**న్యూఢిల్లీ, జూన్ 16:** జూన్ 15 ఆదివారం రాత్రి శీతల్ మృతదేహాన్ని గుర్తించారు పోలీసులు. సోనిపట్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం పంపారు. స్థానిక సివిల్ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం పంపారు. హత్య వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు. హర్యానాలో రెండు రోజుల క్రితం కనిపించకుండా పోయిన మోడల్ శీతల్ అలియాస్ సిమ్మీ చౌదరి శవమై కనిపించింది. హర్యానాలోని సోనిపట్ ప్రాంతంలో శీతల్‌ను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. దుండగులు శీతల్‌ని గొంతు కోసి చంపారు. ఖండా గ్రామానికి సమీపంలోని ఓ కాలువలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఆమె చేతులు, ఛాతీపై ఉన్న పచ్చబొట్లు ఆధారంగా ఆమెను పోలీసులు గుర్తించారు. శీతల్ హర్యాన్వి మ్యూజిక్ వీడియోలలో పనిచేసేది. ఆమె తన సోదరి నేహాతో కలిసి ఖలీలా మజ్రాలో నివసిస్తోంది. హర్యానాలో 2 రోజుల క్రితం



కనిపించకుండా పోయిన మోడల్ శీతల్ అలియాస్ సిమ్మీ చౌదరి శవమై కనిపించింది.

---



# లేడీ డాన్..

### గ్యాస్ స్టేషన్ సిబ్బందిపై గన్‌తో గురిపెట్టిన మహిళ

**లక్నో, జూన్ 16:** గ్యాస్ స్టేషన్ సిబ్బందితో ఒక కుటుంబం వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి చెందిన మహిళ గ్యాస్ స్టేషన్ వ్యక్తి ఛాతిపై గన్ గురిపెట్టింది. నీ కుటుంబం గుర్తుపట్టలేనంతగా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం సాయంత్రం ఒక కుటుంబం కారులో సీఎన్‌జీ రీఫిల్ కోసం గ్యాస్ స్టేషన్‌కు చేరుకున్నది. కాగా, సీఎన్‌జీ ఫిల్ చేస్తున్న సిబ్బంది భద్రత దృష్ట్యా కారులో ఉన్న వారిని బయటకు రావాలని సూచించాడు. అయితే కారు దిగిన ఎహ్‌సాన్ ఖాన్, గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగాడు. మీదకు వెళ్లడంతో ఆ వ్యక్తి చేతితో తోశాడు. ఇది చూసి ఖాన్ కుమార్తె అరిబా ఆగ్రహించింది. వెంటనే కారు వద్దకు వెళ్లి రివాల్వర్ తెచ్చింది. గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఛాతికి గురిపెట్టింది. నీ కుటుంబం నిన్ను గుర్తుపట్టలేనంతగా చాలా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. అక్కడున్న వారు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. దీంతో ఆ కుటుంబం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఖాన్ కుటుంబాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడి పేరుతో రిజిస్టర్ అయిన లైసెన్స్ ఉన్న ఆ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నారు. కాగా, గ్యాస్ స్టేషన్‌లోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

---

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

### ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు

**లక్నో, జూన్ 16:** ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మంది మహిళలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందిరినీ హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయినవారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటన పై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ, 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది. పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నాం.' అని ఆయన వెల్లడించారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
17 జూన్ 2025
హైదరాబాద్


# అదనపు తరగతి గదుల శంకుస్థాపన

**నేటి సాక్షి:జిన్నారం :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అదరపు తరగతి గదులతో పాటు రెండు అదనపు అంతస్తులు నిర్మించేందుకు కోటి రూపాయల నిధులు కేటాయించేందుకు న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి తరగతి గదులను అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.



# వివిధ పాఠశాలలను సందర్శించిన ఎంఈవో



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటిదొడ్డి మండలం కొండాపురం, ఉమిత్యాల, ఉమిత్యాల తండా పాఠశాలలను స్థానిక ఎంఈవో వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా టైం టేబుల్ ప్రకారం పిల్లలకు రోజువారి ఆహారం అందించాలని ఆయన ఉపాధ్యాయులకు తెలియజేశారు అనంతరం టైం టేబుల్ మెనూ కార్డ్ ప్రతి తరగతి గోడపై అతికించాలని ఆ టైం టేబుల్ మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించాలని తెలియజేశారు అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్స్ అందజేశారు అదే విదంగా ఉమిత్యాల తండా ప్రధానోపాధ్యాయులు సొంత నిధులతో పాఠశాలలో ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను కేటీ దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అభినందించారు అనంతరం కొండాపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు స్థానిక ఎంఈఓ హాజరైన కొండాపురం గ్రామ ప్రజలకు బడిబాట గురించి అవగాహన కల్పిస్తూ పిల్లలను కాటన్ సీడ్ కూలీలకు తీసుకొనిపోతే కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి పాపయ్య యుగేందర్ పాల్గొన్నారు

# దోమల నివారణకు మందులు పిచికారీ చేయండి

## కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరన

## డా. ముద్వా రామారావు

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 16:** జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని సోమవారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ నందు జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముద్వా రామారావు కళా జాతర పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముద్వా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను బయటి ప్రపంచాని కి తెలియజేసిన ఘనత కళాకారులకే దక్కిందని జన విజ్ఞాన వేదిక కూడా కళాకారుల ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5న, మిర్యాలగూడలోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న నలగొండ నరసన్న దరువు అంజన్న, అన-ఏపోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, అంకె పాక కోటేష్, కందుకూరి సుదర్శన్, ఆదిమల్ల యల్లయ్య, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, హా లియా మాజీ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీకి రాములు ముదిరాజ్ మరణం తీరని లోటు

**మరణ వార్త తెలిసిన వెంటనే తుమ్మలూరు గ్రామానికి చేరుకొని నివాళులర్పించిన మాజీ మంత్రి**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామానికి చెందిన రాజమోని.రాజు ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు రాజమోని.రాములు ముదిరాజ్ మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన తుమ్మలూర్ గ్రామం చేరుకుని రాములు పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాన్న లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని రాజు ఓదార్చారు...మాజీ మంత్రి తో పాటు పాటు మహేశ్వరం మండలం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి ,మహేశ్వరం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి ,కర్రోళ్ల చెంద్రయ్య ,జాన్ రెడ్డి ,దేవుల నాయక్ ,మిద్దె.విద్యాకర్ ,మాజీ సర్పంచ్లు మంత్రి రాజేష్ ,గాదె. థామస్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు. కృష్ణా యాదవ్, శివ, తుమ్మలూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



# ఫోన్ ట్యాపింగ్ కేసు లో సాక్షిగా గద్వాల జెడ్పి మాజీ చైర్ పర్సన్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ ( రమేష్ ) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈరోజు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద సాక్షిగా తన వాంగ్మూలం ఇవ్వనున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ. నవంబర్ 2023 ఎన్నికల సమయంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన సరితమ్మ ఫోన్ ను అప్పటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసింది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న సరిత తిరుపతయ్య ను జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద సాక్షిగా పాల్గొనాలని కోరిన జూబ్లీహిల్స్ ఏసీపీ.పోలీసుల సూచన మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈరోజు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద తన వాంగ్మూలం ఇవ్వనున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ

# మంత్రి ని కలిసిన జోగులాంబ గద్వాల్ ముదిరాజ్ నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో పశుసంవర్ధక మత్స క్రీడలు యువజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి నీ జోగులాంబ గద్వాల్ జిల్లా ముదిరాజ్ మత్సకారుల సంఘం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు డాక్టర్ వాకిటి శ్రీహరి తో జోగులాంబ గద్వాల్ జిల్లా కు మత్స్యకారుల అభివృద్ధికి తోడుబాటు అందించాలని కోరారు తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు,గద్వాల్ తాలూకా అధ్యక్షులు TNR జగదీష్, గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు,చాపల చిన్న. డాక్టర్ వాకిటి శ్రీహరి ని కలిశారు.....

# నూతన ఎస్సైకి ఘన సన్మానం




**నేటిసాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జి. నరేందర్ రెడ్డి ని జంగాపల్లి మాజీ ఎంపిటిసి రాజేశంగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర కనకయ్య గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దగ్గరుండి ముగ్గు పోయించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారందరికీ నేను దగ్గరుండి మొదటి విడత రెండో విడత మూడో విడతలు గా ప్రతి ఒక్కరికి గ్రామంలో బిల్లులు వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






## చురుకుగా దత్తాత్రేయ దేవాలయం పనులు

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 16 :**నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ దేవాలయం నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం నిర్మాణ పనులకు గాను దాతలు సహకరించాలని కోరుతున్నారు.

## తీలేరులో ఘరానా మోసం



**నేటి సాక్షి, నారాయణపేట జూన్ 16**:నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో వేల రూపాయల వస్తువులు తీసుకొని వస్తానంటూ ఉదయించిన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. ఇలా ఉన్నాయి. బాధితుడు తీలేరు హనుమంతు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తీలేరు గ్రామంలో రేపటినుండి జరగబోయే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు సందర్భంగా స్ప్రైట్ కంపెనీకి సంబంధించిన వ్యక్తి వచ్చి తంసప్ లు, స్ప్రైట్ లు తీసుకొని వస్తానంటూ నగదు పదివేల రూపాయలు తీసుకొని వెళ్లి పోవడం జరిగిందని బాధితుడు వివరించారు. సోమవారం నాడు ఉదయం పది గంటల ప్రాంతంలో నగదు 10,000 తీసుకుని ఫోను స్విచ్ ఆఫ్ లోని పెట్టడం జరిగిందని బాధితుడు వివరించారు. డబ్బులు తీసుకుపోయిన వ్యక్తికి సంబంధించిన ఫోన్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.అట్టి ఫోన్ నెంబరు స్విచ్ ఆఫ్ అయి ఉందని బాధితుడు వివరించారు.

## విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ



**నేటిసాక్షి, నారాయణపేట, జూన్ 16 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్యం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను అందే విధంగా చూడాలని అధికారులకు ఆమె ఆదేశించారు. అనంతరం పేట ఎమ్మెల్యేకు శాలువాలు పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని నీల్వాయి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.1వ తరగతిలో 12మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మధుకర్ ఉపాధ్యాయురాలు పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారులకు పలకలపై అక్షరాలు దిద్దించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీహెచ్ఎస్ నీల్వాయి ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 16 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గారి అధ్యక్షతన 1031 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.అదే విధంగా వానాకాలం 2025-26 లో రైతు భరోసా పథకం కింద రైతు పెట్టుబడి కోసం నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ అధికారి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు,ఆర్ ఐ ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదులను పరిశీలించిన డిఎస్పీ

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 16:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం నారాయణపేట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 04 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందే విధంగా చూడడం జరుగుతోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి, పై ఆఫీసులకి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ తెలిపారు.

# మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేస్తా -సుగుణారెడ్డి

### కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కల్పించాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సుగుణరెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణరెడ్డి మాట్లాడుతూ... మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తే పోలీసులు అడ్డగించడంతో వాగ్వాదానికి దిగిన సుగుణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి & ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టు విక్రమార్క జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడానికి వెళ్లిన తరుణంలో.. పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడం కోసం కార్యకర్తలు నాయకులు రావడంతో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాదాపు నాలుగు గంటలు వేచి ఉన్నప్పటికీ నాయకుడిని కలిసే అవకాశం పోలీసులు ఇవ్వకపోవడంతో.. పోలీసులతో వాగ్వాదానికి దిగి మరి ప్రజా నాయకుడు అయినటువంటి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది నిత్యం ప్రజా సేవలో నిమగ్నమౌతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగించాలని. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి తెలియజేశారు

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### షి టీమ్ పోలీసులు




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 16 :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు.అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేప్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు కవిత తెలిపారు. రోజు నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు కవిత మాట్లాడుతూ... ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలనిలి ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు జ్యోతి, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ అడ్హాక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

### గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు, సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు. త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని, పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ అడ్హక్ కన్వీనర్లుగా పిల్లి రవి, మేకల శ్రీధర్, కంజర్ల భాస్కర్, జంగయ్య, వంగ రవీందర్, మురళి, కొండ గొర్ల శీను, అంకం సదానందం, రత్నాపురం పద్మారావు, చిలుక మారుతి. సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్, బాలరాజు, శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, ములుగు సురేందర్, రాగల లక్ష్మణ్, పరశురాములు రాజు, విజయ్, సంతోష్ కుమార్, కృష్ణ, కనుకయ్య,రమేష్, తిరుపతి, మహేందర్, శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్, ప్రభాకర్, గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్, బాలరాజు, ఆంజనేయులు, రాజ్ మీరు, రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ను అగ్రస్థానం లో నిలబెట్టాలి-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా కలెక్టర్ గా సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించి సోమవారానికి విజయ వంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో కలెక్టర్ సత్యప్రసాద్ కు జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు, అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజా ప్రతినిధులు, జిల్లాలో అధికారుల సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ను పారదర్శకంగా అమలు చేస్తున్నా మని అన్నారు భవిష్యత్తు లో ఇదే స్ఫూర్తి తో అధికారులు పని చేయాలన్నారు. సమన్వయము తో అధికారులతో పని చేయాలన్నారు ప్రజల కు సేవ చేయడం అనేది ప్రభుత్వ అధికారుల కర్తవ్యం అని మానవీయ కోణం లో అధికారులు పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచన చేశారు. అదనపు కలెక్టర్ లత తన మెలకువలు, త్రికరణ శుద్ధి, ఏకాగ్రత, ప్రతి పనిలోనూ నిర్దిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడంలో కలెక్టర్ కనబడిచిన ప్రతిభ కారణంగానే జిల్లా అభివృద్ధి పథంలో వెళు తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిపిఓ మదన్ మోహన్, ఏవో హకీమ్ పాల్గొన్నారు ఇండస్ట్రియల్ ఎం.జి యాదగిరి కలెక్టరేట్

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 17 జూన్ 2025 హైదరాబాద్


# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా నెంబర్ వన్

## నాల్గో స్థానంలో భారత్



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 విజేత దక్షిణాఫ్రికా, 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ICC ట్రోఫీని గెలుచుకుంది. ఫైనల్‌లో గత ఛాంపియన్ ఆస్ట్రేలియాను దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. ఇప్పుడు త్వరలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ప్రారంభం కానుంది, దీనికి ముందు టెస్ట్ ఫార్మాట్‌లో తాజా ర్యాంకింగ్‌లను చూడవచ్చు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 రన్నరప్ ఆస్ట్రేలియా ప్రస్తుతం టెస్ట్ ర్యాంకింగ్‌లలో మొదటి స్థానంలో ఉంది, ప్రస్తుతం ఆ జట్టుకు 123 పాయింట్లు ఉన్నాయి. WTC 2025 ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు ర్యాంకింగ్‌లలో ప్రయోజనం చేకూరింది, ఇది రెండో స్థానానికి చేరుకుంది, ఇప్పుడు ఆ జట్టు 114 పాయింట్లతో ఉంది. ఇంగ్లాండ్ 113 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కొన్ని నెలల క్రితం వరకు భారత జట్టు టెస్ట్ ర్యాంకింగ్‌లలో అగ్రస్థానంలో ఉంది, అయితే న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో వరుస సిరీస్‌లలో ఓడిపోవడంతో నాల్గో స్థానానికి పడిపోయింది, ప్రస్తుతం 105 పాయింట్లు ఉన్నాయి. WTC 2021 విజేత న్యూజిలాండ్ ఐదో స్థానంలో, శ్రీలంక ఆరో స్థానంలో ఉన్నాయి. పాకిస్తాన్ ఏడో, వెస్టిండీస్ ఎనిమిదో, బంగ్లాదేశ్ తొమ్మిదో, ఐర్లాండ్ పదో స్థానంలో ఉన్నాయి. భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ఇంగ్లాండ్‌తో సిరీస్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు 2025లో ఇంగ్లాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ గురించి చెప్పాలంటే, ఈ ఫార్మాట్‌లో భారత్ అత్యుత్తమ బౌలర్. జస్ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. రవీంద్ర జడేజా కూడా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 10వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ విషయానికి వస్తే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ 10 బౌలర్లలో ఒక్క ఇంగ్లాండ్ ఆటగాడు కూడా లేదు.

# ఐర్లాండ్ బౌలర్లపై ఇవిన్ లూయిస్ విధ్వంసం



ఐర్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో వెస్టిండీస్ జట్టు 1-0 తేడాతో విజయం సాధించడంలో స్టార్ ఓపెనర్ ఇవిన్ లూయిస్ కీలక పాత్ర పోషించాడు. వర్షం కారణంగా మొదటి రెండు మ్యాచ్‌లు రద్దవగా, నిర్ణయాత్మక మూడో టీ20లో లూయిస్ బ్యాట్ ఝుళిపించి వెస్టిండీస్‌కు భారీ విజయాన్ని అందించాడు. జూన్ 15, 2025న బ్రెడీలో జరిగిన మూడో టీ20లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఈ నిర్ణయం వెస్టిండీస్‌కు కలిసొచ్చింది. ఓపెనర్లు ఇవిన్ లూయిస్, కెప్టెన్ షాయ్ హోప్ ఐర్లాండ్ బౌలర్లను ఉతికారేశారు. వీరిద్దరూ కేవలం 10.3 ఓవర్లలోనే 122 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇవిన్ లూయిస్ కేవలం 44 బంతుల్లోనే 91 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు ఉన్నాయి. షాయ్ హోప్ కూడా 27 బంతుల్లో 51 పరుగులతో రాణించాడు. వీరిద్దరి వీరోచిత బ్యాటింగ్ ప్రదర్శనతో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇది టీ20ఐ చరిత్రలో వెస్టిండీస్ చేసిన రెండవ అత్యధిక స్కోరు కావడం విశేషం. కేసీ కార్టీ కూడా 22 బంతుల్లో అజేయంగా 49 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు తోడ్పడ్డాడు.అనంతరం 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్, వెస్టిండీస్ బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ఐర్లాండ్ బ్యాటర్లు రోస్ అడైర్ (48), హ్యారీ టెక్టర్ (38) ఓ మోస్తరుగా రాణించినా, మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ 62 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది.వెస్టిండీస్ తరపున ఆకేల్ హుస్సేన్ 3 వికెట్లు, జాసన్ హోల్డర్ 2 వికెట్లు తీసి ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ఈ మ్యాచ్‌లో ఇవిన్ లూయిస్ ప్రదర్శన అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును తెచ్చిపెట్టింది. గత ఇంగ్లాండ్ సిరీస్‌లో నిరాశపరిచిన వెస్టిండీస్ జట్టుకు ఈ సిరీస్ విజయం, ముఖ్యంగా లూయిస్ ప్రదర్శన ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ గెలుపు కరీబియన్లకు ఎంతో అవసరమని కెప్టెన్ షాయ్ హోప్ పేర్కొన్నాడు. రాబోయే ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు ఇది మంచి సన్నాహంగా మారింది.ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను వెస్టిండీస్ గెలవడానికి ఎవిన్ లూయిస్ సహాయం చేశాడు. గత ఏడాది అక్టోబర్‌లో 1188 రోజుల తర్వాత అతను వన్డే క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. సెంచరీ సాధించాడు, అలాగే సిరీస్ గెలిచేలా చేశాడు. అంతకు ముందు దాదాపు 3 సంవత్సరాలు లూయిస్ వన్డే జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆనాడు పల్లెకెలెలో వర్షంతో ప్రభావితమైన ఆ మ్యాచ్‌లో ఆడటానికి అవకాశం వచ్చింది. వెస్టిండీస్ 22వ ఓవర్‌లోనే 195 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఆ వన్డేలో ఎవిన్ లూయిస్ 61 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేశాడు.

# భారత్, ఇంగ్లండ్ ట్రోఫీకి నా పేరు పెట్టకండి

## దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్



భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20 నుండి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ సిరీస్ కోసం టీం ఇండియా పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇంతలో, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌ను కొత్త పేరుతో తెరపైకి తీసుకురావడానికి బీసీసీఐ, ఈసీబీ సన్నాహాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌కు 'టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ' అని పేరు పెట్టాలని నిర్ణయించారు.గతంలో, ఇంగ్లాండ్‌లో జరగనున్న ఈ ఇండియా-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌ను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. పటౌడీ ట్రోఫీని మొదటిసారి 2007లో ఆడారు. భారత క్రికెట్ దిగ్గజాలు ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీల గౌరవార్థం ఇండో-ఇంగ్లాండ్ సిరీస్ కోసం ట్రోఫీకి పటౌడీ అని పేరు పెట్టారు.ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్ కోసం పటౌడీ పేరును సచిన్ టెండూల్కర్, జేమ్స్ ఆండర్సన్ పేరును ఉంచాలని %దీజజ×-జుజదీ% ఇప్పుడు నిర్ణయించింది. ఈ నిర్ణయం తర్వాత, సచిన్ టెండూల్కర్ దిగ్గజ క్రికెటర్ వారసత్వాన్ని కొనసాగించాలని %దీజజ×%కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, సచిన్ టెండూల్కర్ బీసీసీఐ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అధికారులతో మాట్లాడి, ఇండియా-ఇంగ్లాండ్ సిరీస్‌కు తన పేరు పెట్టవద్దని అభ్యర్థించారు. అలాగే, మునుపటి పటౌడీ ట్రోఫీని ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో కొనసాగించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

ఇదిలా ఉండగా, గతంలో బీసీసీఐ కార్యదర్శిగా, ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడిగా ఉన్న జై షాకు సచిన్ టెండూల్కర్ కూడా భారత్-ఇంగ్లాండ్ సిరీస్‌లో పటౌడీ వారసత్వాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై జే షా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుతో చర్చించారని, తదనుగుణంగా, ఇండో-ఇంగ్లాండ్ సిరీస్‌లో ఇచ్చే అవార్డుకు పటౌడీ పేరు పెట్టే అవకాశం ఉందని తెలిసింది. అంటే, ఇక్కడ టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీతో పాటు, ఒక అవార్డుకు పటౌడీ పేరు పెట్టనున్నారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే టెస్ట్ సిరీస్ కోసం కొత్త ట్రోఫీని జూన్ 14న ఆవిష్కరించాల్సి ఉంది. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఈ కార్యక్రమం వాయిదా పడింది. ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 20కి ముందే జరిగే అవకాశం ఉంది.



# అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్

## మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ విడుదల

మహిళల క్రికెట్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ తొలిసారిగా తలపడనున్నాయి. కొలంబో వేదికగా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంక వేదికలలో మహిళల వన్డే వరల్డ్ కప్ జరగనుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లో మొత్తం 31 మ్యాచ్‌లు ఆడతారు. వన్డే వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ప్రతి మ్యాచ్ వేదిక మరియు సమయం వివరాలు ఇక్కడ ఉన్నాయి.మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 మొదటి మ్యాచ్ మంగళవారం, సెప్టెంబర్ 30న బెంగళూరులోని %వీ%. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని %=% ప్రేమదాస స్టేడియంలో ఆడేలా ప్లాన్ చేశారు నిర్వాహకులు. ప్రపంచ కప్‌లో ఆతిథ్య భారత జట్టుతో పాటు ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు పాల్గొంటాయి. ఫార్మాట్ గురించి చెప్పాలంటే ఇది రౌండ్-రాబిన్ మెథడ్‌లో జరుగుతుంది. తర్వాత 2 సెమీ-ఫైనల్స్ ఉంటాయి. సెమీఫైనల్ విజేతలు ఫైనల్లో వరల్డ్ కప్ కోసం తలపడతారు.భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ అక్టోబర్ 5న జరగనుంది. శ్రీలంకలోని కొలంబోలోని %=%. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

### ప్రపంచ కప్‌లో భారత జట్టు షెడ్యూల్

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 9: భారత్ - దక్షిణాఫ్రికా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 12: భారత్ - ఆస్ట్రేలియా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్ - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 23: భారత్ - న్యూజిలాండ్ - గౌహతి - మధ్యాహ్నం 3 గంటలకు
అక్టోబర్ 26: భారత్ - బంగ్లాదేశ్ - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు


పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరితే అక్టోబర్ 29న జరిగే మొదటి సెమీఫైనల్ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. సెమీస్ గెలిచి పాక్ ఫైనల్ కనుక చేరితే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే మొదటి సెమీఫైనల్ గౌహతిలో, ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో నిర్వహించేలా ప్లాన్ చేశారు.

# నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే

## భారత క్రికెటర్ కరుణ్ నాయర్



భారత క్రికెటర్ కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనను అతడు పంచుకున్నాడు. తనను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవమని ఓ ప్రముఖ క్రికెటర్ సూచించాడని అందులో చెప్పాడు. ఆర్థికంగా నమ్మకాన్నిచ్చే ఫ్రాంఛైజీ టీ20 లీగ్‌లు ఆడుకోమని తనకు సూచించాడని అందులో వివరించాడు. నాయర్ మాత్రం దేశవాళీల్లో రాణించి జాతీయజట్టులోకి తిరిగి ప్రవేశించాడు. ఈ నెల 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు తరపున ఎంపికయ్యాడు. నాకు ఇప్పటికీ గుర్తుంది. ఓ ప్రముఖ భారత క్రికెటర్ రెండు సంవత్సరాల క్రితం నాకు ఫోన్ చేశాడు. నన్ను అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోమన్నాడు. ఆర్థికంగా నమ్మకం కోసం విదేశీ టీ20 లీగుల్లో ఆడమని సూచించాడు. అతడు చెప్పినట్లు చేయడం సులువే. కానీ నా లక్ష్యం తిరిగి భారత జట్టులో ఆడటమే. ఈ సంఘటన రెండేళ్ల క్రితం జరిగింది. కానీ ఇప్పుడు నేను టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాను" అని ఇంటర్వ్యూలో కరుణ్ నాయర్ అన్నాడు. అతడు ప్రస్తుతం మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. తాజాగా ఇంగ్లాండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టుతో తలపడినా అనధికారిక టెస్ట్ మ్యాచ్?లో అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ సాధించాడు.( పస్తుత భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కరుణ్ నాయర్‌కు మద్దతుగా నిలుస్తున్నాడు.



## అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.



## మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు

మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.

## డబుల్ డోస్



వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.

## లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.



## న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.



## పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్

హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# న్యాయం కోసం 80 ఏళ్ల వితంతు మహిళ నిరీక్షణ

- రూ : 9 కోట్ల స్థలం దర్జాగా కబ్జా
- నాడు వైకాపా - నేడు కూటమి మధ్యలో పోలీసులచే కబ్జా
- నాడు అఖిలపక్షం అండ
- నేడు అధికారులే సూత్రధారులు పాత్రధారులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఎనిమిది పదులు దాటిన వితంతు మహిళలు... (రుద్రరాజు సంపూర్ణమ్మ, దొమ్మరాజు లక్ష్మమ్మ) 1981 మార్చి 23న దాక్యుమెంట్ నెంబర్ లు :1287/81, 1288/81 రిజిస్టర్ కాబడి వారి స్వాధీనములో ఉన్న స్థలాన్ని 2023లో అధికారంలో ఉన్న వైకాపా నేతలు దౌర్జన్యంగా కబ్జా చేసే ప్రయత్నం చేయగా, తిరుపతికి చెందిన అఖిలపక్ష కమిటీ నాయకులు తమకు అండగా ఉండి న్యాయం చేశారు. అప్పటినుండి మా స్వాధీన అనుభవంలో ఉన్న స్థలాన్ని పోలీసుల అండదండలతో, ప్రజా ప్రతినిధుల సంపూర్ణ సహకారాలతో తెలుగుదేశం పార్టీ చోటా నాయకులు వెంకటరత్నం, విజయ్ అనే వ్యక్తులు 50 మంది పైగా దుండగులతో 9 కోట్లు విలువైన స్థలాన్ని కబ్జా చేశారు. దీనిపై సీసీ నంబర్ 180/25 గా అలిపిరి పిఎస్ లో విజయ్ ప్లస్ 20 మంది పైగా కేసు నమోదైనప్పటికీ విజయ్ తన అనుచరులతో దగ్గరుండి పోలీసుల అండదండలతో అనుమతులు లేని నిర్మాణాలు చేపడుతున్నాడు. ఇందులో దొమ్మరాజు లక్ష్మమ్మ ఈ స్థల వివాదం దిగులుతో గత ఏడాది అక్టోబర్లో కాలం చెందింది. ఆమె ఏకైక కుమారుడు చంద్రశేఖర్ రాజు ప్రభుత్వ ఉద్యోగిగా ఈ ఏడాది మే నెలలో పదవీ విరమణ చెందారు. తన తల్లి మరణంతో మనోవేదనతో ఆ స్థలంలో తాను నిర్మించిన ఇంటిలో జనార్ధన్ భార్య లక్ష్మి ఇద్దరు ఆడపిల్లలు గల పేదవానికి ఉచితంగా స్థలాన్ని కాపాడుకుంటూ రెండు ఆవులు నాలుగు ఏనుములతో ఇంటింటికి పాలు పోస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. రుద్రరాజు సంపూర్ణమ్మ తన చిన్న కుమార్తె గుంద్రాజు నీరజ, అల్లుడు గుంద్రాజు సుకుమార్రాజు, మనమరాలు కీర్తనలు కలిసి ఆ స్థలంలో జీవిస్తూ ఉండేవారు. మే నెల 22న అలిపిరి ఎస్ఐ లోకేష్ కుమార్ తన అల్లుడు, కుమార్తెను స్టేషన్కు తీసుకువెళ్లి తన కుమార్తెను స్టేషన్లో ఉంచి అల్లుడు సుకుమారుని తమ స్థలం కు తీసుకువచ్చి క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని నగరంలో అక్కడక్కడ తిప్పి స్టేషన్కు తీసుకువెళ్లి కరెంట్ మీటర్ దొంగతనం కేసు ఉందని రిమాండ్ కు పంపుతున్నట్లు తన కుమార్తెకు చెప్పి జైలుకు పంపారు. 23 ఉదయం నేను ఆ స్థలంలో ఉండగా, కుమార్తె నీరజ తన భర్త బీలు కోసం కోర్టు ప్రాంగణానికి వెళ్ళింది. నేను ఒక్కటే ఇంటి దగ్గర ఉండగా విజయ్ తన అనుచరులు వచ్చి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని తన కూతురుకు సెల్ఫోన్ ద్వారా విషయం చెప్పడంతో ఆమె 100కు కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వచ్చే సమయానికి 50 మంది పైగా దుండగులు స్థలంలో ప్రవేశించి బూతులు మాట్లాడుతూ, దౌర్జన్యంగా పరిసరాలను నాశనం చేశారు. పెద్ద మనుషులు (న్యాయవాదులు) కొందరు వచ్చి మాట్లాడినప్పటికీ వారు వినకుండా ఇళ్లను కూల్చివేసి, మానవతా సంస్థ వాహనం కోసం ఏర్పాటుచేసిన పెద్ద షెడ్డును ధ్వంసం చేశారు. మా అల్లుడు సబ్ జైల్లో ఏడు రోజులు తరువాత బెయిల్ పై విడుదలై వచ్చి కలెక్టర్ ను కలసి న్యాయం కోసం అభ్యర్థించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అర్బన్ ఎమ్మార్వో 164 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ ను అమలు చేయాల్సిందిగా అలిపిరి పోలీసులకు సమాచారం ఇచ్చి, తనకు నోటీసులు అందజేశారు. ఈ మేరకు నేను అధికారుల ఆదేశానుసారం ఉండగా విజయ్ అనే వ్యక్తి తన అనుచరులతో అధికారుల ఆదేశాలను భేకాతర చేస్తూ నిర్మాణాలు చేపడుతూనే ఉన్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు చెప్పాలని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే అది పోలీసులు చూస్తారని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ నా స్థలంలో రూపురేఖలు మారుస్తూ నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నేను గౌరవ హైకోర్టు నుండి రిట్ పిటిషన్ నంబర్ 14081/2025 గా ఆర్డర్ పొందాను. అయినను పోలీసుల అండదండలతో ఆ దుండగులు దౌర్జన్యంగా తమ స్థలంలో ప్రవేశించి అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారు. కావున తమరు నాపై దయ ఉంచి తక్షణం తగిన న్యాయం చేయగలరని ఆ దేవదేవుని వేడుకుంటూ, అన్నదమ్ముడు లాంటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి, బంగారు భవిష్యత్తు కలిగిన బిడ్డలాంటి జనసేనాని, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి, ఉజ్వల భవిష్యత్తు కలిగిన మనవడు లాంటి యువ నేత నారా లోకేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలుతో తక్షణం తమ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తారని మనస్పూర్తిగా కోరుకుంటూ.. వేయికళ్లతో నిరీక్షిస్తూ... న్యాయమైన న్యాయం కోసం సమగ్ర విచారణ జరిపి తమకు మనశాంతి కలిగించి మరికొంత కాలం జీవించే అవకాశం కల్పిస్తారని శిరసు వంచి వేడుకుంటూ.... మీ రుద్రరాజు సంపూర్ణమ్మ(81), భర్త లేట్ నారాయణరాజు, డోర్ నెంబర్: 22-8-240 /1, ఎస్ ఎల్ వి నగర్ ఫిఫ్త్ క్రాస్, ఆపోజిట్ సెల్ టవర్, నియర్ మారస సరోవర్ హెూటల్, ఉపాధ్యాయ నగర్, తిరుపతి. సెల్ నెంబర్ :9110720746, 9441449525.

# కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం-పేదోడి కళ్ళల్లో ఆనందం

## కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ మాజీ వార్డ్ సభ్యులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది ఇప్పటికీ కూడా కొన్ని గ్రామాలలో.. ఇందిరమ్మ రాజ్యంలోనే కట్టించిన ఇండ్లను ఇంకా మనము చూస్తున్నాం.. అదేవిధంగా హస్తం గుర్తు అంటేనే పేదోడికి అన్నం పెట్టే విధంగా ఉంటుంది మరియు ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం కావాలనే కోరిక ఏదైతే ఉంటుందో అది కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గణపురం రాజు, కావలి శ్రీశైలం తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రైతుల సంక్షేమానికి పెద్దపీట చంద్రబాబు పాలనలోనే

- 400 క్వింటాల రాయితీ వేరుశనగ విత్తనాలు పంపిణీ.
- మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం :** రైతుల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పాలనలోనే పెద్దపీట వేశారని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పంట సాగు చేసుకునేందుకు వీలుగా 400 క్వింటాల్ రాయితీ వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం అందించింది అన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 8 రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా 30 కేజీల బస్తా వేరుశనగ విత్తనాలను రాయితీతో పంపిణీ చేస్తున్నామన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎన్. చిన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టి, అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం త్వరలో ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతని కొనియాడారు. వ్యవసాయ శాఖ అధికారులు బి మమత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి రైతులందరూ ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. రైతులు తమ పొలాలలో పండించిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. రబీ సీజన్లో రాయితీ వేరుశనగ విత్తనాలు తీసుకొని రైతులకు మొదట ప్రాధాన్యతగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చేకూరి జనార్దన్ చౌదరి, బి రమణ రెడ్డి బి విజయ్ కుమార్ రెడ్డి, కొడవటిగంటి జగదీష్ చౌదరి,బి లీల ప్రకాష్, గజ్జల మహేష్ రాయల్, పి చిట్టిబాబు, యారం జవహర్ రాయల్.రమేష్ రాయలు ,పచార్ల జగదీష్ రాయల్, కే మోహన్ రెడ్డి. అగ్రికల్చర్ అసిస్టెంట్ కార్తీక్, ఢిల్లీ, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాసారపు ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊట్కూరి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కో లకాని జలంధర్, చిట్యాల శ్రీకాంత్ ,బోయపోతు రాజేశం, ఎండ్రి కాయల గంగాధర్ ,కొలకని అశోక్, కొలకని మల్లయ్య,ఇండ్ల లచ్చయ్య ,కుంబాల లచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



## మంత్రి వాకిటి శ్రీహరికి ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 16 :** హైదరాబాద్ సెక్రటేరియట్ లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రవాసీయుల పక్షాన శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఆర్ఐ అడ్వైసరీ కమిటీ మెంబర్ , ప్రవాసీ విభాగం అంతర్జాతీయ సమన్వయకర్త నంగి దేవేందర్ రెడ్డి, మంత్రి గారిని కలిసినవారిలో లినంగి బాచి రెడ్డి మరియు నంగి మహేశ్వర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మట్టిని కల్పించాలి

### తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రం లో గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరైతే అర్హులుగా ఉన్నారో గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మాత్రమే మట్టిని కూడా సరఫరా చేయాలని మరియు కొంతమంది ఇదే అదనంగా చూసుకొని ఒక్క ట్రాక్టర్ కి 400 నుండి 500 వరకు తీసుకోవడం జరుగుతుంది పూర్తిగా ఇంటి దగ్గరికి వచ్చే వరకి 1500 వరకు ఒక్క టాక్టర్ మట్టికి ఖర్చు వస్తుంది దయచేసి ప్రభుత్వం వెంటనే దీనిపైన గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎవరైతే నిర్మించుకుంటున్నారో వారందరికీ కూడా గ్రామం లోనుండి మట్టి తీసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు అలాగే ఈ యొక్క దళారులు ఎవరైతే ఉన్నారో.. 500 కు 400 కు మట్టి అమ్ముకుంటున్నారో... బయటి వారికి అమ్ముకునే సరే కానీ ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ప్రభుత్వం సహాయం చేయాలని.. గ్రామంలోనే అవకాశం కల్పించాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో సోమవారం రోజున రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగింది. రైతులు పంట మార్పిడి చేయాలని మరియు శ్రావణ దృశ్య మాధ్యమాన్ని వినియోగించుకొని శాస్త్రవేత్త ల తో రైతాంగం తమ సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మండల స్పెషల్ ఆఫీసర్ కిషోర్ ఎంపీడీవో రామ్ రెడ్డి మరియు ఏఈఓ లు గంగాధర్, అశ్విని, శివలీల మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## తుడా చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తుడా నూతన వైస్ చైర్మన్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ గా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభం బన్సల్ గారిని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వీసి శుభం బన్సల్ గారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
17 జూన్ 2025


# ప్రొఫెసర్ కేశవరావ్ జాదవ్ కు నివాళులర్పించిన ప్రజా సంఘాలు



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 16 :**తెలంగాణ అస్తిత్వాన్ని నలుదిశలా భావజాల వ్యాప్తి చేసిన తొలి, మలిదశ ఉద్యమ కారులు కేశవరావ్ జాదవ్ అని తెలంగాణ విద్యావంతుల వేదిక వివిధ ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. సోమవారం స్థానిక మిర్యాలగూడలో కేశరావు జాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పీడిత ప్రజల హక్కుల కై గొంతెత్తాడని, గైర్ ముల్కీ ఉద్యమంలో తెలంగాణ కు దక్కాల్సిన ఉద్యోగాల కోసం ప్రొఫెసర్ జయశంకర్ తో కలిసి పోరుబాట పట్టారని పౌర హక్కుల కోసం పోరాడారని పాలమూరు జిల్లాలో కరువు కరాళ నృత్యం చేస్తుంటే అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చిన మానవతా వాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, దేగ వీటి, బీసం రామయ్య,, శర్మ, కలిమెల నాగయ్య, భిక్షమయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, మనోజ్, గురవయ్య రాజు, హరి, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

# చిట్టినాడ్ యజమాన్యం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## చిట్టినాడ్ సిమెంట్ అవగాహన సదస్సులో పాల్గొన్న చిక్కిరి శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. చిట్టి నాడ్ సిమెంట్ యజమాన్యం ఆధ్వర్యంలో.. యొక్క అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి ఆయిల శ్రీకాంత్ గౌడ్ డీలర్ దగ్గర ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది అని తెలియజేశారు ఆ యొక్క సిమెంట్ గురించి గ్రామంలో ఉన్న పెద్దలకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నాకు ఉన్న పరిచయాల మేరకు నేను ప్రతి ఒక్కరికి కూడా ఈ యొక్క సిమెంటు గురించి తెలియజేస్తూనని యజమానానికి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గవర్నమెంట్ స్కూల్ కి ప్రైవేట్ బస్సు

## జెడ్పీహెచ్ఎస్ కోల్ల పడకల్ స్కూల్‌కు కొత్త బస్సు ప్రారంభం

### గ్రామాల పెద్దల సమన్వయంతో గొప్ప ఉపకారం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ హైస్కూల్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కొత్త స్కూల్ బస్సును ప్రారంభించారు. ఈ బస్సు పోరండ్ల, దుబ్బచర్ల, సుభన్‌పూర్, దిల్వార్ గూడా, షేర్ గూడెం భద్రాయపల్లె, సిద్ధాపురం వంటి పక్క గ్రామాల పిల్లలను కోళ్ల పడకల్ పాఠశాలకు రవాణా వసతులు లేనందున, పాఠశాలకు టైం రాలేకపోతున్నారని స్కూల్ ఉ పాధ్యాయులు గ్రామ పెద్దలు సమన్వయం చేస్తూ ఏదైనా సహకారం అందించాలని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా, కోళ్ల పడకల్ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు డిజిటల్ తరగతులు, కంప్యూటర్లు, శుభ్రమైన వాష్‌రూమ్స్, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా, స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యనందించాలన్న లక్ష్యంతో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు కలిసి బస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందిగామ నర్సింహా, హన్మగాళ్ల చెందయ్య, ఇప్పలపల్లి నారాయణ రెడ్డి,ఐతావాదా నర్సింహా, ఆవుల మల్లేష్, చేపంగి ప్రవీణ్, సంఘం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంత రెడ్డి,ఎల్కటి రఘుపతి, కట్టెల శేఖర్, నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ టీచర్ల బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంక్షేమం పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు. మన ఊరిలోని స్కూల్‌ను మనమే అభివృద్ధి పరచుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలు చొరవ తీసుకోవడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# కులం పేరుతో ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించడం నేరం

## ప్రభుత్వ విప్, కూటమి ఎమ్మెల్యే థామస్ దృష్టికి తీసుకెళ్తాం- జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆఫీస్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ మండలంలో గత పది సంవత్సరాలుగా ఎగువ కమ్మ కండ్రిక ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వెంకటేశులు ను అకారణంగా , అన్యాయంగా తొలగించడాన్ని జనసేన తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అని చెప్పుకొని దామోదరం నాయుడు, వెంకటేశులు నాయుడు, సోమశేఖర్ నాయుడు, మురళి నాయుడు అనువారు ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేయడానికి వీలు లేదని, అనేకమార్లు గొడవలు పడటం, అతని ఇబ్బంది పెట్టడం, అనేక సందర్భాల్లో చేశారని తెలిపారు. ఇక్కడ ఉంటే తెలుగుదేశం అయినా ఉండాలి, లేదా జనసేన అయినా ఉండాలని అతని విధులు అనేకమార్లు ఆటంకం కలిగించారని, దురుద్దేశపూర్వకంగా జిల్లా కలెక్టర్ గారికి తప్పుడు సమాచారం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. అంబేద్కర్ సాక్షిగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేషులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా కులం, మతం, ప్రాంతం, భాషల ప్రాతిపదికన విభజించి చూడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ కు జరిగిన అన్యాయాన్ని గౌరవ ప్రభుత్వ విప్ మరియు కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షుడు లతీష్, ఎస్ఆర్ పురం మండలం ఉపాధ్యక్షులు చార్లెస్, చందు, ప్రధాన కార్యదర్శి సురేష్, పుల్లూరు సర్పంచ్ పవన్, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గం బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, యువజన నాయకులు చందు, జన సైనికులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో యువకులు అరెస్ట్ - కోదాడ డీఎస్పీ రెడ్డి



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** గంజాయి విక్రయిస్తున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోదాడ డీఎస్పీ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని చాకలి గట్టు వద్ద కొంతమంది యువకులు గంజాయికి బానిసై గంజాయి సేవించడంతోపాటు విక్రయాలకు పాల్పడుతున్నారని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి యువకులను పట్టుకున్నారు. వారి వద్ద సుమారు 1.9 కేజీల గంజాయి, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. నిందితులు ఖానాపురం గ్రామానికి చెందిన కనగాల సతీష్, మండల కేంద్రానికి చెందిన షేక్ సైదా బాబు,బడేటి వెంకటేష్, చెవుల శ్రీకాంత్ లను అరెస్టు చేయగా మిర్యాలగూడకు చెందిన భాను ప్రసాద్ పరారీలో ఉన్నట్లు డిఎస్పి అన్నారు. నిందితులను కస్టడీలకు తీసుకొని కోదాడ కోర్టుకు హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి పట్టివేతలో చాకచకంగా వ్యవహరించిన అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు. నంతరం కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి యువకుల తల్లిదండ్రులకు గంజాయి పై జరిగే అనర్థాలనలు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుక సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం ఆర్కే బీచ్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

# రైతు నేస్తం కార్యక్రమం



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి,నీల్వాయి రైతు వేదికల నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అధ్యక్షతన 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్,ఎంపీడీవో కుమారస్వామి,మాజీ జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ పాల్గొన్నారు. అదే విధంగా వానాకాలం 2025-26 లో రైతు భరోసా పథకం కింద రైతు పెట్టుబడి కోసం నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వీరన్న,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రోక్సర్ సుల్తానా ,హెప్సభ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అమీర్ కనివినేస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మడికొండ చౌరస్తా లో అమీర్ కనివినేస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే ఆర్ దిలీప్ రాజ్. ఈ కార్యక్రమము లో మెట్టు గుట్ట చెర్మన్ పైడిపాల రఘు చందర్, జిల్లా నాయకులు హరీష్ రెడ్డి, మాజీ కాజీపేట మండల అధ్యక్షులు తొట్ల రాజు యాదవ్, 64 డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ లు బైరి లింగమూర్తి, మడికొండ గ్రామ అధ్యక్షులు వస్కుల శ్రీను, 46 వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, ఐ వై సి వర్ధన్నపేట ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్,కాజీపేట మండల ఐ వై సి ఉపాధ్యక్షులు భోగి కృష్ణ, కొప్పుల నవీన్, శివ నాగరాజు, బొజ్జ శ్రీను, పవన్ కళ్యాణ్, ఉదయ్, పరమేశ్, రాజు, గ్రామ కాంగ్రెస్ సినియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ప్రారంభం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లాలోని వర్ధన్నపేట మండలం ఇల్లంద రైతు వేధిక నుండి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్షన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, మండల వ్యవసాయ శాఖ అధికారి, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




# నూతన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి

### నూతన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కి శుభాకాంక్షలు

**నేటి సాక్షి -మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 16 :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మేడిపెల్లి మాదిగ సేవ సంఘం సభ్యులు చాలా ఏళ్లుగా సేవా కార్యాక్రమాలు పార్టీ కోసం కష్ట పడ్డ వ్యక్తి రాజకీయంలో చాలాసార్లు తక్కువ మెజారిటీతో ఓడిన ఎప్పుడు కూడా వెనకడుగు వేయని ప్రజల మనిషి అనునిత్యం ప్రజల కొరకు మాదిగల అభివృద్ధి కొరకు పరితపించే మాదిగ ముద్దుబిడ్డ ధర్మపురి నుండి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలవగాఅడ్లూరి లక్ష్మణ్ అన్నకి మంత్రి పదవి లో చోటు కల్పించి దళిత జాతికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే కాంగ్రెస్ పార్టీ పెద్దలకి మేడిపెల్లి మాదిగ సేవ సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే నూతన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన లచ్చన్న రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతి లో మాదిగ సమాజాన్ని ముందు కి తీసుకెళ్లాలని కోరుకుంటూ లచ్చన్న కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ సేవ సంఘం అధ్యక్షులు మకిలి డానియల్, ఉపాధ్యక్షులు దుమాల అనీల్,నల్ల రమేష్, ప్రధానకార్యదర్శి ఆర్మూరి శంకర్, రైటర్ దుమాల ప్రేమ్ కుమార్, కార్యదర్శులు ధోనీపాల శాంతయ్య, చెప్యాల నరేష్, క్యాషియర్ కొత్తూరి రాజు,దుమాల ఆనంద్, కోశాధికారి, పాలేపు రవి, చిట్యాల గణేష్,



## దుబాయ్ లో ఉన్న మిత్రుని జన్మదిన వేడుకలు చేసిన ..



**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 16 :** ఉపాధి కోసం దుబాయ్ వెల్లిన చెప్యాల లక్ష్మి నర్సయ్య(బన్నీ)25 వ జన్మదిన వేడుకలని మేడిపెల్లి లో ఉన్న తన చిన్న నాటి స్నేహితులు ఘనంగా నిర్వహించారు స్నేహానికి అర్థం నిలువెత్తు నిదర్శనం ప్రతి మిత్రునికి దుబాయ్ లో ఉన్న అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి ఏ అవసరం వచ్చిన ఆపదలో మీకు తోడుగా నేనున్నానంటూ అనుక్షణం స్నేహితులు ఎదగాలానే తపనతో అందరి మంచి చెడ్డలు చూసే మా స్నేహితుడు లక్ష్మి నర్సయ్య నిండు నూరేళ్లు శుఖ సంతోషాలతో ఆనందం గా ఉండాలని మున్ముందు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ప్రేమతో స్నేహితులు ధోనీపాల రకేష్, దుమాల అనీల్, బాపురపు అజయ్, బొల్లె రాజేంధర్, చెట్ పెల్లి అజయ్, ఓరగంటి నవీన్, చిట్యాల చైతన్య, మిత్రులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు 7 లక్షల 49వేయిల 500 రూపాయాలను మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోశయ్య, చెప్పాల శ్రీనివాస్, బైర సంతోష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## 108లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**నేటి సాక్షి,వేమనపల్లి :**పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలను ఆసుపత్రికి తరలించే క్రమంలో 108లో ప్రసవించిన ఘటన వేమనపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గొర్లపల్లి గ్రామానికి చెందిన గురుండ్ల వసుమతి భర్త వెంకటేష్ నెలలు నిండి ప్రసవ సమయం దగ్గర పడటంతో ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నొప్పులు అధికం కావడంతో 108 కి ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న ఈఎంటి జనార్దన్ రెడ్డి, పైలెట్ ఇమామ్ గ్రామానికి చేరుకొని మహిళలతో పాటు ఆమె బంధువులను 108లో ఎక్కించుకొని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో మహిళకు నొప్పులు అధికమవడంతో కోటపల్లి సమీపంలో రోడ్డు పక్కన నిలిపివేసి 108 వాహనంలోనే డెలివరీ చేశారు. వసుమతి పండంటి ఆడబిడ్డను ప్రసవించింది. తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వసుమతి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్) :** రాష్ట్రంలో వర్షాల కురుస్తుండడంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో సరిపడ మందులను నిలువ చేసుకోని సిద్ధంగా ఉండాలని, ప్రజలకు 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు.



# కూటమి ప్రభుత్వంలో మామిడి రైతులకు కష్టాలు తప్పడం లేదు

### కూటమి ప్రభుత్వంలో మామిడి రైతులకు కష్టాలు తప్పడం లేదని వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చందు రాజు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మామిడి రైతులు కష్టాలు ఎక్కువైపోయాయిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చందురాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే మామిడి రైతులకు తీవ్ర నష్టం జరగతా ఉందని, మామిడి రైతుల కష్టాలను పట్టించుకునే నాయకుడే లేక రోడ్డు ఎక్కిన పరిస్థితి ఈరోజు నెలకొంది అన్నారు. గత ప్రభుత్వంలో తోత పూరి 20000 30,000 40 వేలకు అమ్మి రైతులు లాభాల్లో పుంజుకొని సంతోషంగా ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇటీవలే రైతులు సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతులకు ఏ న్యాయం చేశారని ప్రశ్నించారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన సీఎం చంద్రబాబు సైతం జిల్లా ప్రజల కష్టాలను గాలికి వదిలి యోగా ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రతి ఏటా రైతులు మామిడి పంటలో లక్షలు ఖర్చు చేసి కోత కి వచ్చే సమయంలో రేటు లేక రోడ్డుకే పరిస్థితి ఈ ప్రభుత్వంలో నెలకొనిందని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ఫ్యాక్టరీల వద్ద లోకల్ లీడర్లు టోకెన్ లలో అడ్డదారులు తొక్కుతున్నారని సామాన్య రైతులకి టోకెన్ లు అందడం లేదని వాపోయారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

### అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కి జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరత గురించి జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల కమిటీ తరఫున విన్నపము. రాష్ట్రంలో దేశంలోనే విద్యాపరంగా వెనుకబడిన జిల్లాగా మన ప్రాంతం ఉండడం దుర దృష్టకరం. ముఖ్యంగా కేటి దొడ్డి, గట్టు మండలాలలో విద్యా శాతం అక్షరాస్యత తక్కువగా ఉండడం ఆందోళనకరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, అఖిలపక్ష కమిటీ విచారణలో కేటి దొడ్డి మండలంలో నూరు మంది ఉపాధ్యాయులు, గట్టు మండలంలో 80 మందికి పైగా ఇంకా కొన్ని మండలాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. దానికి సంబంధించి సమాచారాన్ని మీ ముందు ఉంచుతున్నాము. ఈ రకంగా పరిశీలిస్తే మొత్తం జిల్లాలో 1500 మంది ఉపాధ్యాయుల కొరత ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాం. అసలే ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలను పంపని పరిస్థితి, ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చి విపరిమితమైన ఫీజుల పెంపుదలతో పేదల నడ్డి విరుస్తు న్నారు. వాటి మీద సరైన పర్యవేక్ష ణ కావాల్సి ఉంది. ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం అమలుచేయడం లేదు. ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థు లకు ఉచిత విద్య అమలుకు నోచుకోవడం లేదు. మౌలిక వసతులు లేవు, ఇన్చార్జి డిఈఓలతో నడుపు చున్నాము. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత పిల్లల సంఖ్య పరిపూర్ణంగా లేరు. కనుక ఉపాధ్యాయుల భర్తీ చేయని పరిస్థితి ఉంటే గతంలో మాదిరి విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరుచున్నాము. శాశ్వత పరిష్కారము చేయని పక్షంలో విద్య వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జోగులంబ జిల్లాలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించుట. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించుట. ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలేని పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించుట. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు, ఆటో మక్బుల్, మాచర్ల ప్రకాష్, సిపిఎం వెంకటస్వామి, అతికూర్ రహిమాన్ మోహన్ రావు శంకర్ ప్రభాకర్, దండోరా ఆంజనేయులు, ఎస్పీ, హనుమంతు, నందిన్నె వీరన్న, అనిమిరెడ్డి, చిన్నపాడు ఆంజనేయులు ఎల్కూరు భాస్కర్, సాయికుమార్, జయన్న, విద్యార్థి నాయకులు యూనస్, తీర్మల్, చాంధు పాషా, సవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# మల్దకల్ లో భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం మల్దకల్ మండలంలో రైతు భవనము నందు భూ భారతి రెవెన్యూ సదస్సు ఎస్ ఝాన్సీ రాణి మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి నర్సింలు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల మరియు మల్లకల్ మండలం కోఆర్డినేటర్ టి పద్మ హాజరై మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో భూ సమస్యలు : - భూమిలేని నిరుపేద కూలి కుటుంబానికి చెందిన వారికి ప్రభుత్వ మిగులు భూములు ఒక కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మరియు పట్ట భూమి ఇనామీ భూమి లావుని పట్టా సీలింగ్ భూమి ప్రభుత్వ భూమి పోడుభూమి వారసత్వం భూమి బాగా పంపకాలు సాదా బైనాము కొనుగోలు భూములు రిజిస్ట్రేషన్ కొనుగోలు దానం భూమి బహుమతి భూమి పాస్ బుక్ లో కొంత భూమి ఎక్కి వేరే సర్వే నెంబర్ భూమి ఎక్కి లేకపోవడం కొత్త రికార్డులు ఎక్కలేదు మిస్సింగ్ భూములు సర్వే నెంబర్ ఎక్కింది కానీ వారి పేరు మీద ఎక్కలేదు ముటేషన్ పెండింగు మరియు కొందరకు ఓఆర్సీ ఉన్న భూమి పట్టకాలేదు ఇలాంటి మొదలగు భూ సమస్యలతో కూడుకున్న సమస్యలను పలు గ్రామాల్లో గుర్తించిన విషయాలను భూభారతి రెవెన్యూ సదస్సులో వెంటనే పరిష్కారం చేయాలని రైతులను ఆఫీస్ పూర్త తిప్పుకోరాదని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. రేషన్ కార్డు సమస్యలు గురించి పై తెలిపిన విషయాలను పురస్కరించుకొని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రైతులతో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పైన మరియు భూమిలేని కూలి కుటుంబానికి చెందిన కూలీలను వారి సమస్యలను పైన అధ్యయనం చేసిన సమస్యలను పాంప్లేస్టు రూపంలో పాంప్లెంట్ తయారుచేసి మరియు మెమొండమును తయారుచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి అనగా జాతీయ నాయకుల జయంతి లను పురస్కరించు కొని మరియు అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ మహిళ దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ వాతావరణ కాలుష్య దినోత్సవమును పురస్కరించుకొని మేడే కార్యక్రమంలో పురస్కరించుకొని ఇలా ఎన్నో పర్యాయాలు జిల్లా కలెక్టర్ మరియు అన్ని మండలాల తగిల్దర్ గారికి మెమో రాండాలు ఇచ్చి ఇట్టి మెమొరండాలను గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు చేరే విధంగా చేయడం జరిగింది ఇట్టి విషయంపై ఈరోజు తాసిల్దారు గారు వారి పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు భూమిలేని నిరపేద కూలి కుటుంబాలకు చెందిన కూలీలు రేషన్కాల్లో పేర్లు ఎక్కలేని కుటుంబాలు అందరూ పాల్గొనడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈఓ రామి రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, హౌజింగ్ పిడి గణపతిలతో కలసి ప్రజావాణి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల సంబంధించిన 127 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.రెవెన్యూ శాఖ 51, పిడి హౌసింగ్ 12, జి డబ్ల్యు యం సి వరంగల్ 13 దరఖాస్తులు రాగా మిగత వివిధ శాఖలకు సంబంధించినవి 51 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తుదారునికి అర్థం అయ్యేలా చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు నిర్వహించిన గ్రీవెన్స్ లో స్వీకరించిన మొత్తం 11,221 దరఖాస్తులలో 10,349 దరఖాస్తులు పరిష్కరించగా 872 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వారిని కూడా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన డిఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈవో జ్ఞానేశ్వర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ క్షేమఫలాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** వరంగల్ జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సత్య శారద బాధ్యతలు చేపట్టి సోమవారానికి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు జిల్లా అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో అధికారుల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించి జిల్లాను ముందు ఉంచడంలో కృషి చేశామన్నారు. జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, నేషనల్ హైవే, విమానాశ్రయం, నర్సంపేట జిల్లా ఆసుపత్రి తరతర ప్రతిష్టాత్మక కార్యక్రమాలను శ్రీకారం చుట్టి సునాయాసంగా తుది దశకు తీసుకురావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో అధికారులు పని చేయాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన మెలకువలు, త్రికరణ శుద్ధి, ఏకాగ్రత, ప్రతి పనిలోనూ నిర్దిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం లో కలెక్టర్ కనబరిచిన ప్రతిభ కారణంగానే జిల్లా అభివృద్ధి పథంలో వెళుతున్నదని అన్నారు. డిఆర్ఓ విజయలక్ష్మి, టీజీవో ప్రెసిడెంట్ జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ ఫణి కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్, డి ఏ ఓ అనురాధ వైస్ ప్రెసిడెంట్ డి సి ఓ నీరజ, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు కలెక్టర్ కు అభినందలు తెలిపారు.

# ఏకకాలంలో రైతు భరోసా చారిత్రాత్మక ఘట్టం

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** రైతు సంక్షేమమే పరమావధిగా భావించి అన్నదాతల ఖాతాల్లో ఏకకాలంలో 9వేల కోట్ల రూపాయలను జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇది చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం గా మిగిలిపోతుందని వనపర్తి శాసన సభ్యుడు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేరుగా మాట్లాడడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం నాగవరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రాయితీపై పనిముట్లు , తుంపర సేద్యం పనిముట్లు, బిందు సేద్యం పనిముట్లు, రాయితీ విత్తనాలు, రాయితీ పంపుసెట్లు, అనేక పథకాల ద్వారా నేడు అన్నదాతలకు లబ్ధి చేకూరుస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, జిల్లా విశాఖ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై సిద్దిపేట పోలీసుల ఉక్కుపాదం

- 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలో నకిలీ నిషేధిత పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముఠాను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఆదేశానుసారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, టాస్క్ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెజ్జంకి ఎడ్లబండి చౌరస్తా వద్ద, 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్ కు పంపారు.ఈ సందర్భంగా సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బెజ్జంకి ఎడ్లబండి చౌరస్తా వద్ద మంచిర్యాల జిల్లా కొత్తపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన దుర్గం శేఖర్ తండ్రి మల్లయ్య వయసు 30 సంవత్సరాలు అను అతనిని పట్టుకొని అతని వద్ద నుండి 4 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుని, విచారించగా బెజ్జంకి గ్రామ శివారులోని పాడుబడిన ప్రభుత్వ పట్టు పరుగుల కేంద్రం వద్ద నిల్వచేసిన నాలుగు బస్తాలలో గల 160 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోనైనది. ఇనుకొల్లు వసంత రాంరెడ్డి వయసు 50 సంవత్సరములు నివాసం మైదుకూరు కడప జిల్లా, కుందవరం ప్రభాకర్, వయస్సు 50 సంవత్సరములు, గ్రామం కొండపల్లి, నంద్యాల పై ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకొని వారి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పై ముగ్గురి నిందితులను బెజ్జంకి ఎస్ఐ తిరుపతి రెడ్డి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.విడి విత్తనాలు నకిలీ విత్తనాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరు నెలలు కష్టపడితే పంట చేతుకు వస్తుంది, విడి విత్తనాలు, నకిలీ విత్తనాలతో ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా విడిపిత్తనాలు నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లుగాని కలిగి ఉన్నట్లుగానే తెలిసినట్లయితే వెంటనే డయల్ 100 కు లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 87126677447, సమాచారం అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విడి విత్తనాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీను, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రమేష్, జానకి రామ్ రెడ్డి, బెజ్జంకి ఎస్ఐ తిరుపతిరెడ్డి, పోలీస్ సిబ్బంది,బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి బండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం లో రైతుల భాగస్వామ్యం

## మండల వ్యవసాయ అధికారి బి.రజిత.



**నేటి సాక్షి,నల్లబెల్లి,జూన్ 16:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులచే, మూడవ దఫాలో భాగంగా రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము, వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం వానాకాలం 2025 -రైతు భరోసా నిధుల విడుదల రైతు ఖాతాల్లో ఆన్లైన్లో జమ చేయుట పైన రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. నూతనంగా అందించిన వీడియో కాన్ఫరెన్స్ లో మన మండలానికి నారక్కపేట, మేడపల్లి రైతు వేదిక లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో నరసింహమూర్తి. జడ్పీ సీఈవో రామ్ రెడ్డి. తహసిల్దార్ ముప్పు కృష్ణ. డిడి అశోక్. మండల వ్యవసాయ అధికారి బి రజిత. సిపిఓ.సిపి రాజన్. ఎం ఈ ఓలు. మహేందర్. వినుషా. శ్రీకాంత్. శివకుమార్. మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు నల్లబెల్లి,నారక్కపేట, మేడపల్లి క్లస్టర్ల రైతు వేదికలలో అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అనారోగ్యంతో పారిశుద్ధ కార్మికుడు మృతి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా 55 డివిజన్ కోమటిపల్లిలో ఆదివారం కడారి లక్ష్మణ్ పారిశుద్ధ కార్మికుడు అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో రాజి రెడ్డి తగిన సహాయం అందిస్తామని తెలిపారు. పలు డివిజన్ల జవాన్ లు పారిశుద్ధ కార్మికుల సిబ్బంది తదితరులు కలిసి తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# రైతు నేస్తం మీ కోసం



**నేటి సాక్షి చెన్నూర్ టౌన్:** చెన్నూర్ మండలం లో అంగ్రాజ్ పల్లి, శివలింగాపూర్ గ్రామాలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీసీ యూనిట్స్ ప్రారంభించడం వలన రైతులకు వ్యవసాయ పద్ధతులను రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు సాంకేతిక సూచనలు ఇస్తు రైతన్నలను లాభలా బాటలో వెళ్ళడానికి ఈ రైతు నేస్తం చాలా ఉపయోగపడుతుందని చెన్నూర్ మండల రేపే రైతు భరోసా ప్రారంభోత్సవ కార్యక్రమం వానాకాలం 2025 పెట్టుబడి గంటల నుండి మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చే రైతు భరోసా 2025 వానాకాలం లాంచింగ్ ప్రారంభం మరియు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయడం ఇట్టి కార్యక్రమము మన చెన్నూరు మండలంలోని శివలింగాపూర్ అంగరాజుపల్లి, కిష్టంపేట్ క్లస్టర్లలో ని రైతువేదికల లో మన మండల రైతులు తమ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్ రైతువేదికలకు వచ్చి సీఎం ప్రసంగ కార్యక్రమాన్న వీక్షించవలసిందిగా కోరుతున్నాము పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది ఉండి ,ఇప్పటివరకు రైతు భరోసా పథకంలో నమోదు కాని రైతులందరూ వారి వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతా పుస్తకము నకలుతో సంబంధిత రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారి వద్ద నమోదు రేపు చేసుకోవాల్సిందిగా రైతులందరినీ కోరుచున్నాము. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డు కొరకు ఇంకా తీసుకొని వారు కూడా ఆరోజే సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము చెన్నూరు ఏ డి ఏ మండల వ్యవసాయ అధికారీ, ఏఈ ఓ లో రైతులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 16:** రోడ్డు భద్రత పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని విధిగా ప్రతి ఒక్కరు శిరస్త్రాణం ధరించాలని జాగృతి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. సోమవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కేఎస్ఆర్ గార్డెన్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత యాక్సిడెంట్లు మాదకద్రవ్యాలపై పోలీసు బృందాలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు 18 సంవత్సరాల లోపు పిల్లలకు బైక్ లు ఇచ్చి రోడ్ల పైకి పంపవద్దని, మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్థాలు జరిగే పరిణామాల పైన జాగృతి కళా బృందం పాటలు పాడి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస నగర్ చెందిన దాదాపు 150 మంది ప్రజలు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# 'రైతు నేస్తం 'పై సర్కారు ప్రత్యేక దృష్టి

- 1034- రైతు వేదికల్లో నేడు ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి తో ముఖాముఖి

**నేటి సాక్షి, కొడిమ్యాల :** జూన్ 16, (సోమవారం) ముఖ్యమంత్రి. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం. రైతులతో "ముఖాముఖి" కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుపబడింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానాకాలం 2025 - 26 పంటలకు రైతు భరోసా పథకం కింద రైతు పెట్టుబడి నిధులు విడుదల చేయడం జరిగింది కోడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్, కొడిమ్యాల,పూడూరు రైతు వేదిక లలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి ఏ. చరణ్ దాస్. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, తిర్మలాపూర్ నోడల్ అధికారి. ఎంపీడీఓ స్వరూప , పూడూరు నోడల్ అధికారి. ఎంపీవో వెంకటేశ్వర్లు, టెక్నికల్. వ్యవసాయ అధికారులు



దీప్తి,సింధు మరియు పాక్స్ చైర్మన్ లు పోలు రాజేందర్ ,బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు ఏఈఓ లు రాజేష్, ప్రశాంత్ , శ్రీలత మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో భారత్ సాంకేతిక ప్రగతి సాధించింది

## బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరి నారాయణరెడ్డి, అట్లూరి రామకృష్ణ

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిత్ భారత్ గరీబ్ కళ్యాణ్ సుపరిపాలనపై బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్, లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో ప్రొఫెషనల్ మీట్ మరియు పాత్రికేయ సమావేశం అనంతరం నాగవరం నూతన పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ యూపీఏ పదేళ్ల కాలంలో కేంద్ర పన్నుల వాటా (టాక్స్ డివల్యూషన్ ఫండ్) కింద రాష్ట్రానికి 45,169 కోట్లు రాగా ఎన్డీఏ 10 ఏళ్ల హయాంలో 2,19,860 కోట్లు అందాయని యూపీఏ ప్రభుత్వం కన్నా 387% అధికమని,దేశంలో 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలలో రాష్ట్రంలో జహీరాబాద్ లో 3,000 కోట్లతో పారిశ్రామిక స్మార్ట్ సిటీ నిర్మాణంలో ఉందని జాతీయ రహదారులు 1,50,000 కోట్లతో నిర్మాణంలో ఉన్నాయని,రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లు, 10 డబ్లింగ్ ప్రాజెక్టులు, ఫైనల్ లొకేషన్ సర్వేలో ఉన్న 30 కొత్త రైల్వే ప్రాజెక్టులు ఎం ఎం టి ఎస్ ఫేస్ టు,రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్ట్,కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ చర్లపల్లి సికింద్రాబాద్ నాంపల్లి లింగంపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికరణ ఇతర లైన్ల స్టేషన్ల నిర్మాణానికి మరియు మెట్రో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ మొత్తం కలిపి 1,21,782 కోట్లు నిధుల విడుదల జరిగిందని.సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కారో హైదరాబాద్ కు 353 కోట్లు,రామగుండం ఎన్టీపీసీ 1600 ఎండబ్ల్యూ పవర్ ప్లాంట్ నిర్మాణానికి 11,000 కోట్లు దేశంలో అతిపెద్ద ఫ్లోటింగ్ రామగుండం 100 ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి 442 కోట్లు రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి 6338 కోట్లు తెలంగాణ రైతులకు ఎరువులపై అందిన సబ్సిడీ 60000 కోట్లు,19 విడతల PM కిసాన్ సమ్మాన్ నిధి నిధులు 11,500 కోట్లు ప్రధానమంత్రి కృషి సంచాయోజన ఎబిఐపి 11 ప్రాజెక్టులకు 1,245 కోట్లు నిధుల విడుదల చేయడం జరిగిందని ఇందులో దాదాపు75% పథకాల పనులు పూర్తయి 25% ముగింపు దశలో ఉన్నాయని తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు నిదర్శనం అని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర నాయకులు అట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్రం రూపాయి పంపితే పావలా ప్రజలకు చేరేదని కానీ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్సర్ ద్వారా నేరుగా అకౌంట్లో చేరుతున్నాయని తెలంగాణ రాష్ట్రానికి 14,15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామీణ




స్థానిక సంస్థలకు అందిన నిధులు12575 కోట్లు పట్టణ స్థానిక సంస్థలకు అందిన నిధులు 7071 కోట్లు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన 1196 కోట్లు బీబీనగర్ అయిమ్స్ 1366 కోట్లు సనత్ నగర్ ఈఎస్ఐసి మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి 2100కోట్లు జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి 6500 కోట్లు జాతీయ సామాజిక సహాయం 2000 కోట్లు ఉపాధి హామీ పథకం కింద 30000 కోట్లు ఐఐటి హైదరాబాద్ 2050 కోట్లు పీఎం శ్రీ స్కూల్స్ 543 పాఠశాలలకు 800 కోట్ల నిధులు కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం 135 కోట్లు సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం 1000 కోట్లు పీఎం మిత్ర మెగా టెక్స్టైల్ పార్క్ వరంగల్ 500 కోట్లు ఎస్సీల సాధికారికతకు 1,310 కోట్లు నూతన ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి 420 కోట్లు దివ్యాంగుల సాధికారకత కోసం 362 కోట్లు సాంస్కృతిక పర్యాటక అభివృద్ధి కోసం 1000 కోట్లు ఎన్డిఆర్ఎం, ఎస్డిఆర్ఎఫ్ కింద అందిన సహాయం 5000 కోట్లు జాతీయ ఆహార భద్రత చట్టం కింద 1.91 కోట్లకు పైగా లబ్ధిదారులకు సబ్సిడీతో కూడిన రేషన్ కోసం చేసిన ఖర్చు 30000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలకు అందించిన రుణాలు 10 లక్షల కోట్లు వివిధ సాధికారత పథకాల కింద తెలంగాణ ప్రజలకు సబ్సిడీతో అందించిన రుణాల మొత్తం 20 లక్షల కోట్లు గత 11 సంవత్సరాల కాలంలో వరి ధాన్యం సేకరణలో భాగంగా తెలంగాణ రైతులకు చెల్లించిన మద్దతు ధర మొత్తం 1,64,363 కోట్లు పత్తి పంటకు అందించిన కనీసం మద్దతు ధర 41,000 కోట్లు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడానికి మరియు పర్యాటక సామర్థ్యాన్ని పెంచడానికి దాదాపు 1000 కోట్లతో ప్రాజెక్టు చేపట్టడం జరిగిందని రామప్ప ఉంస్కో గుర్తింపు ఆలయ అభివృద్ధి కోసం 10 కోట్లు భద్రాచల ఆలయ అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద 42 కోట్లు అలంపూర్ జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం 45 కోట్లు నిధుల విడుదల జరిగిందని రానున్న మూడేళ్ల కాలంలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే రెండో స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి మున్నూరు రవీందర్ ఫోటో ఎగ్జిబిషన్, ప్రొఫెషనల్ మీట్ కార్యక్రమాల కన్వీనర్, సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కడ గ్రామంలో ఏ రామన్ గౌడ్ ఉపాధ్యక్షులు బి కుమారస్వామి ఏ సీతారాములు ఏ సుమిత్రమ్మ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జి పెద్దిరాజు అధికార ప్రతినిధులు తిరుమలేష్ మనివర్ధన్ కార్యదర్శి రామ్మోహన్ మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖలీల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మండల అధ్యక్షులు క్రాంతి నాయుడు బుచ్చిబాబు గౌడ్, తిరుపతిరెడ్డి ముప్పూరు చెన్నయ్య విష్ణువర్ధన్ నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు తంతోజు నవీన్ చారి రాయన్న సాగర్ విజయ సాగర్ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎద్దుల రాజు వాకిటి సుదర్శన్ సత్యనారాయణ రాములు అశోక్ తదితరులు పాల్గొన్నారు...

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని పేదవారికి అంద జేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించు కోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెర వేరుస్తామని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు తాజాగా అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధి దారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవాలని, విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ అవుతాయని తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బిఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందన పూర్ణ చందర్, ఓని స్వర్ణలత, పుర్యాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామిరెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 16 :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రివర్యులుగా పదవి బాధ్యతలు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ని ప్రత్యేకంగా నారాయణపేట జిల్లా ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో శాలువాలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, బొంత మొగులయ్య, టైసన్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులు చట్టాలపై, అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బాల రక్షభవన్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సర్వీసెస్ మరియు బాల్య వివాహాలపై, బాలల రక్షణ, చట్టాలపై సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై, అవగాహన కార్యక్రమం నల్లబెల్లి మండలంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్ 181 వారు పాల్గొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ దారావత్ మౌనిక మరియు కేసులు వర్కర్ సుష్మ సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల, స్వప్న మాట్లాడడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నుండి సుష్మ, మౌనిక మాట్లాడుతూ 1098 సర్వీసెస్ 24/7 సర్వీస్ అందిస్తుంది అని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి మరియు బాల్య వివాహలు బాల కార్మికులు పోక్సో యాక్ట్ చైల్డ్ లేబర్ యాక్ట్ తప్పిపోయిన పిల్లలు మానవ అక్రమ రవాణా ప్రేమ వివాహాలు తల్లి తండ్రి వదిలిసిన పిల్లలు బిక్షాటన చేస్తున్న పిల్లలు, పిల్లల్ని రేస్క్యూ చేసే వారికీ ఎడ్యుకేషన్ అండ్ షెల్టర్ అందిస్తాం అని అవగాహనా ఇవ్వడం జరిగింది, స్పాన్సర్ షిఫ్ వీసీపీసీ ఫార్మేషన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మరియు డీసీపి యు సర్వీసెస్ గురించి మాట్లాడారు. మహిళల శిశు, దివ్యాంగుల, మరియు వయో వృద్ధుల శాఖ అధ్వర్యం లో పైన తెలిపిన విభాగాలు పని చేస్తాయని మహిళలకు మరియు పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల, స్వప్న మహిళలకు మహిళ హెల్ప్ లైన్ 181 తద్వారా బాధిత మహిళలకు పిల్లలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కీ మరియు పిల్లలు 1098 కీ కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి కాల్ చేయాలని తెలిపారు. ఇలాంటివి ఏమైనా గ్రామాల్లో వారి పరిధిలో పని చేస్తున్న క్రమంలో ఎవరైనా మహిళలు, పిల్లలు ఇబ్బందులకు గురైనట్లయితే మా దృష్టికి తీసుకు రావాల్సిందిగా వివో మీటింగ్ సభ్యులకు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ సుష్మ మౌనిక సఖి సెంటర్ కేసు వర్కర్ తిరుమల మరియు స్వప్న, సీసీ పద్మ వి వో ఏ ప్రసాద్ పాల్గొన్నారు.